సూర్య
శ్రీ దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 2 | జనవరి | 2025 | పేజీలు : 16




## శ్రీ భద్రకాళి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

అమ్మ వారిని దర్శించుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు



4 లో



# కొత్త ఆశలతో 2025 నయా జోష్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 01: కొత్త సంవత్సరానికి ఉమ్మడి జిల్లా సాదర స్వాగతం పలి కింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంబరాలు అంబ రాన్నంటాయి. కాల గమనంలో మరో వసంతం కలిసి పోయింది. కొందరికి సంతోషాలను పంచుతూ మిగతా 2లో..

కొత్త సంవత్సరానికి గ్రాండ్ వెల్ కమ్ పలికిన ఉమ్మడి జిల్లా వాసులు

భక్తులతో ఆలయాల్లో రద్దీ

భారీగా మద్యం, చికెన్, బిర్యానీ వినియోగం



# పర్యాటక రంగంలో ములుగు జిల్లాకు జోష్



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 1 (మేజర్ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన పర్యాటక జిల్లాగా ములుగు జిల్లా ప్రాధాన్యత దక్కించుకుంటుంది. జిల్లాలో పురాతనమైన కాకతీయుల కట్టడాలు, ఆల యాలు, చెరువులు, దట్టమైన అడవులు, సహజసి ద్ధమైన వనరులు ములుగు జిల్లాను పర్యాటక రంగంగా అగ్రగామిగా నిలబెడుతున్నాయి. ప్రకృతి ప్రసాదించిన వరప్రసాదంగా కాకతీయులు నిర్మించిన లక్నవరం చెరువు పర్యాటక రంగంగా అత్యధిక ఆదాయాన్ని ప్రభుత్వానికి తెచ్చిపెడుతుంది. ఐలాండ్ వన్, ఐలాండ్ టు పేరుతో పాటు ఇటీవల అత్యంత ఆధునిక సౌకర్యాలతో మిగతా 2లో..

రోజురోజుకు పెరుగుతున్న పర్యాటకులు

రామప్ప, లక్నవరం, మేడారం, బోగత, మల్లూరు చెంతన బ్లాక్ బెర్రీ

గత ఏడాదితో పోలిస్తే 42 శాతం పెరిగిన పర్యాటకులు

రామప్ప ఆలయ యునెస్కో గుర్తింపుతో మరింత ప్రాచుర్యం

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న మంత్రి సీతక్క

# ప్రజల ఆదరణ పొందుతున్న సూర్య దిన పత్రిక



పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, డాక్టర్ రాజేశ్వరప్రసాద్, డాక్టర్ లలితా దేవి

8 లో



# పర్యాటక రంగంలో ములుగు జిల్లాకు జోష్



మొదటి పేజీ తరువాయి..

అడ్వెంచర్ గేమ్ లతో పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా ఐలాండ్ త్రీ ప్రారంభించడం పర్యాటక రంగంలో విశిష్ట ప్రచారాన్ని కల్పించింది. దీనికి తోడు రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు దక్కడంతో అంతర్జాతీయంగా రామప్ప ఆలయానికి, ములుగు జిల్లాకు ప్రచారం కలిగింది. ఆసియా ఖండంలోని అత్యంత పెద్ద జాతరగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ములుగు జిల్లాలో ఉండటం ఈ జిల్లా ప్రాంత వాసుల అదృష్టంగా భావిస్తున్నారు. ములుగు జిల్లాలోని మంగపేట మండలంలో గల మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. నయాగారా జలపాతం అందాలను తలపించేలా జిల్లాలో ఉన్న బోగత జలపాతాలు ములుగు జిల్లాకు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. దట్టమైన అడవులు పక్షుల కిలకిల రావాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షించడంలో ప్రాధాన్యత దక్కించుకున్నాయి.





కాగా ఇటీవల తాడ్వాయి మండలంలోని బ్లాక్ బెర్రీ ఐలాండ్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో మరో నూతన పర్యాటక ప్రదేశాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. జిల్లాకు చెందిన మంత్రి ధనసరి సీతక్క పర్యాటక రంగంగా ములుగు జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు విస్తృతంగా శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో పర్యటనల సంఖ్య గతంతో పోలిస్తే ఘననియంగా పెరిగింది. దీంతో స్థానికులకు ఉపాధిపరంగా ఎంతో దోహదంగా మారుతుంది. లక్నవరం రిసార్ట్లతోపాటు స్థానికంగా మరికొన్ని రిసార్ట్లో ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు వ్యాపారపరంగా ఉపాధి పరంగా అవకాశాలు దక్కుతున్నాయి. వాహనరంగం మీద ఆధారపడ్డ



యువకులకు, స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతుండటంతో స్థానికుల సైతం పర్యాటకులను అతిధుల్లాగానే ఆహ్వానిస్తున్నారు. కాగా గోదావరి జలాలు లక్నవరం చెరువులోకి మళ్ళిస్తే పర్యాటకు రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఏది ఏమైనా పర్యాటక రంగం ఉపాధికి విస్తృతంగా దోహదపడుతుంది.



## కొత్త అశలతో 2025

# నయా జోష్



మొదటి పేజీ తరువాయి..

మరి కొందరికి దు:ఖాన్ని మిగిల్చుతూ జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఉమ్మడి జిల్లా ప్రజలు 2024 ఏడాదికి వీడ్కోలు చెబుతూ 2025 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. అర్ధరాత్రి 12 గంటలు కొట్టగానే కేక్ కట్ చేసి న్యూ ఇయర్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బ్యాండు మేళాలతో ఆడి పాడారు. మంగళవారం సాయంత్రం నుండే 31 వేడుకలు షురూ అయ్యాయి. చిన్నా పేద్ద తేడా లేకుండా అందరిలో నయా జోష్ కనిపించింది. సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకు హ్యాపి న్యూ ఇయర్ అంటూ కేరింతలతో 2025 కు గ్రాండ్ గా వెల్ కమ్ పలికారు. యువత , చిన్నారులు పాటలకు స్టెప్పు లేస్తూ సంబరాల్లో మునిగి తేలారు. కేక్ లు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. నూతన సంవత్సరాల శుభా కాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా బేకరీలు, స్వీట్ల దుకాణాలు కళకళలా డాయి. న్యూ ఇయ ర్ సందర్భంగా తెల్లవారు జామునే ఇళ్ల ముందు వాకిళ్ల ను అం దమైన రంగవల్లులతో అలంకరించి ఉమ్మడి జిల్లా వాసులు నూ తన సంవత్సరాన్ని అహ్వానించారు. ఉదయాన్నే ఆలయాలకు తరలి వెళ్లారు. అనేక చిన్న, పెద్ద గుడులు, ఆలయాల వద్ద భక్త జన సందోహం కనిపించింది. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అర్ధరాత్రి నుంచే అనందోత్సాహాల్లో మునిగి తేలారు. చికెన్, మటన్ , చేపలకు పెద్ద ఎత్తున గిరాకీ ఏర్పడింది. మంగళవారం నుండి బుధవారం వరకు కేక్ లు , బిర్యాల పాయింట్ల వద్ద సందడి కనిపించింది. నూతన సంవత్సరం సందర్భంగా మద్యం ఏరులైపారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అదికాకండా న్యూ ఇయర్ వేడుకల్లో ఈ సారి చికెన్ వినియోగం బాగా పెరిగిందని మార్కెట్ వర్గాల ద్వారా తెలిసింది. ఇళ్లల్లోనే కాకుండా రెస్టారెంట్ల లోనూ చికెన్, మ టన్ విక్రయాలు భారీగా పెరిగాయి.









# గీసుగొండ జాతర వేలం పాటలు



గీసుగొండ జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య)మండలం లోని ప్రసిద్దమైన గీసుగొండ శ్రీలక్ష్మి నరసింహ స్వామి జాతర ఈ నెల 11 నుండి ప్రారంభం కానున్న సందర్భంగా జాతర ప్రాంగణంలో కొబ్బరికాయలు,లడ్డు ప్రసాదం విక్రయాలకు,సైకిల్ స్టాండ్ నిర్వహణకు మండలకేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సహిత వేణుగోపాల స్వామి ఆలయం వద్ద వేలం పాటలు పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి సమక్షంలో నిర్వహించారు.వేలం పాటలో లడ్డు ప్రసాదం ద్వారా రూ.27వేలు,కొబ్బరికాయల ద్వారా రూ.17 వేలు, సైకిల్ స్టాండ్ కు రూ.11 వేల రూపాయలు కలిపి మొత్తం రూ.55వేలు ఆదాయం వచ్చినట్లు దేవస్థాన కమిటి చైర్మన్ ఏనుగుల సాంబ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ వైస్ చైర్మెన్ చాడ సంజీవ రెడ్డి, ప్రచార కార్యదర్శి బండారి నరేందర్,రామ కుమారస్వామి,కోల వేణు,తాటికొండ నరేందర్, కోట ఆనందం,మల్లేశం,దౌడు భరత్,దౌడు ప్రవీణ్,వటుకుల ప్రశాంత్, ఆలయ అర్చకులు వేదాంతం వెంకట నరసింహ చార్యులు,మురళి కృష్ణ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్



గీసుగొండ జనవరి1 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుదవారం తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను,ప్రజల గొంతుకును వినిపిస్తుందని అన్నారు.పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ కు,సూర్య దినపత్రిక యాజమాన్యానికి,సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాచ్చాపూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు వలుగుల సారంగపాణి,కోశాధికారి దూపటి యుగంధర్,డైరెక్టర్ బత్తిని భాస్కర్,దూలం రజనీకాంత్,బొమ్మగాని రమేష్,కోనూరు కిరణ్,తాళ్లపల్లి యాదగిరి,దేశినేని అనిల్,కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీ.ఎన్.ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డోలే చిన్ని



గీసుగొండ జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): కొండా దంపతుల ప్రధాన అనుచరుడు,కాంగ్రెస్ జిల్లా నాయకుడు గోపాల నవీన్ రాజ్ జన్మదిన వేడుకలు గీసుగొండ మండలం కొనయమాకుల గ్రామంలో మాజీ సర్పంచ్ డోలే చిన్ని రాదాబాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జన్మదిన కేక్కు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం గోపాల నవీన్ రాజ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పిసాల రాజు ,వెంకటేష్, నర్సింగరావు,నూతన్,మేకల అజయ్ కుమార్,వెంకటేష్,భూక్య రాజు నాయక్, తోట వేణు,శివ,శ్రీను,కార్తీక్,క్రాంతి పాల్గొన్నారు.

## నవ తెలంగాణ రిపోర్టర్ తిలక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎస్సార్



శాయంపేట, జనవరి 01,(సూర్య న్యూస్ ) : మండల కేంద్రానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ బాల్నే తిలక్ బాబు సోమవారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం సందర్శించి తిలక్ బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి తిన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మనోధైర్యంగా ఉండాలని తెలిపారు. తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఆయన వెంట పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ ఎంపీపీ భాస్కర్ చంద్రప్రకాష్, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిందం రవి, బాసని మార్కండేయ, లక్ష్మీనారాయణ, కొమ్ముల భాస్కర్, నిమ్మల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి

### ప్రాజెక్టు మేనేజర్ లు భాను ప్రసాద్, శ్రీనివాస్, రాంబాబు

### ఉద్యోగులకు పదోన్నతి ఉత్తర్వులు అందజేత

గణపురం రూరల్, జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య: ఉద్యోగులు, కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం కృషి చేయాలనిప్రాజెక్టు మేనేజర్ లు భాను ప్రసాద్, శ్రీనివాస్, రాంబాబు లు అన్నారు. బుధవారం కేకేటి ఓసి త్రీ ప్రాజెక్టులో అర్హత గల ఉద్యోగులకు సర్వీస్ లింక్డు ప్రమోషన్ పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్లు మాట్లాడుతూ పదోన్నతులు ఉద్యోగుల్లో బాధ్యతాభారం పెంపొందించడంతో పాటు, ప్రాజెక్టు లక్ష్యాల సాధనకు ఉత్సాహాన్ని అందించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అన్ని వర్గాల ఉద్యోగులు కృషి చేయాలని, సామూహిక భాగస్వామ్యంతో ప్రాజెక్టు విజయవంతం కావాలని పిలుపునిచ్చారు ప్రాజెక్టు అభివృద్ధికి ఉద్యోగుల నిబద్ధత శ్రమ దోహదపడుతుందని మేనేజర్ ఉద్ఘాటించారు. ఈ సందర్భాన్ని సంతోషంగా జరుపుకుంటూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఉద్యోగులకు సూచించారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన రడం భరత్



గీసుగొండ జనవరి1 మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు వార్తాపత్రికలని,ప్రజా సమస్యల పరిష్కారంలో నేటి దినపత్రిక సూర్య ముందుంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రడం భరత్ అన్నారు.ఈ సందర్భంగా సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.అన్ని రకాల వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,పత్రీక రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకొని వార్తలను అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న సూర్య దినపత్రిక కు ,యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఆవిష్కరణలో దర్శనాల రాజు,మంద అనిల్,శివ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ఘనంగా నవీన్ రాజ్ జన్మదిన వేడుకలు




గీసుగొండ జనవరి 01 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని 16వ డివిజన్ ధర్మారంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు,కొండా దంపతుల అనుచరుడు గోపాల నవీన్ రాజ్ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భారీ కేక్ ను కట్ చేశారు.అనంతరం అన్నదానం చేశారు. మున్సిపాలిటీ సిబ్బందికి బట్టలు,పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణి చేశారు.కార్యక్రమంలో గోపాల నారాయణ, మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ కొమ్ముల కిషోర్,కొమ్ముల బాబు, మాడి శెట్టి రాజయ్య, యాదగిరి,శ్రీనివాస్, రవి,బాలరాజు,లక్ష్మణ్,మాడిశెట్టి రవి, ముత్తి లింగం,శ్రీకాంత్,మంద బాబురావు, అమెరిశెట్టి రాజు,పోచన స్వామి తదితరులు పాల్గొన్నారు.




## టీ.ఎస్.యు.టి.ఎఫ్ (2025)క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపి కడియం కావ్య

హన్మకొండ సూర్య జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టీ.ఎస్.యు.టి.ఎఫ్ నూతన సంవత్సర (2025)క్యాలెండర్ ను వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, కోశాధికారి ఏస్.ఎ రవూఫ్, కార్యదర్శులు బి.వెంకటేశ్వరరావు, పాక శ్రీనివాస్, నామోజు శ్రీనివాస్, కె.రమేష్, గుండు కరుణాకర్, మండల బాధ్యులు టి.వి సత్యనారాయణ, వి.నర్సింహరావు, డి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన పోలీస్ ధర్మారావు



గీసుగొండ జనవరి1(సూర్య)2025 నూతన సంవత్సరం సూర్య దిన పత్రిక క్యాలెండర్ ను గీసుగొండ మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, మండల నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ ధర్మారావు మాట్లాడుతూ సూర్య దిన పత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం వార్తా కథనాలు రాస్తు,నిజాలను నిర్భయంగా వాస్తవాలను వెలుగులోకి తెస్తోందన్నారు. సామాన్యులను ఆలోచింప చేసి,ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, ఎండి జహీర్,ఎండి ముర్తిజా,అజారుద్దీన్,డోలే రాజ్ కుమార్, గుండెకారి నరసింగరావు, సదానందం పాల్గొన్నారు.

## సంస్కృతి విభాగం కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులుగా పబ్బోజు నరసింహ చారి



తాడ్వాయి జనవరి 01మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సంస్కృతి విభాగం మండల అధ్యక్షులుగా పబ్బోజు నరసింహ చారి (సూరి )నీ బుధవారం మంత్రి సీతక్క, పైడా కుల అశోక్ సూచన మేరకు తాడ్వా యి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు బొల్లు దేవేందర్ ముదిరాజ్. నియమించార. ఈ సందర్భంగా పబ్బోజ్ నరసింహ చారి మాట్లాడుతూ నాపై గౌరవంతో నాకు కట్టబెట్టిన సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షులు నియమించిన మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ధి రెడ్డి ,రంగరబోయిన జగన్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# పరిపాలనలో రేవంత్ రెడ్డి అట్టర్ ప్లాఫ్



### ప్రణాళికలకు పరిమితమైన కడియం శ్రీహరి

### రైతుల పాలిట రాక్షసుడు రేవంత్ రెడ్డి

### సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోని ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్, జనవరి1,మేజర్ న్యూస్(సూర్య):సంవత్సర పరిపాలనలో సీఎం రేవంత్ రెడ్డి అట్టర్ ప్లాఫ్ అయ్యాడని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు.బుధవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపారు.అనంతరం మాట్లాడుతూ 20 నుంచి 30 సంవత్సరాల కాలంలో దేశ చరిత్రలో అట్టర్ ప్లాఫ్ అయినటువంటి సీఎం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయగా వారు పాత డొక్కు బస్సులలో ప్రయాణం చేస్తున్నారు తప్ప కొత్త బస్సులను ప్రవేశపెట్టలేదని విమర్శించారు.రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని కౌలు రైతులకు 15000 లు మహిళలకు 2500 లు ఆటో డ్రైవర్లకు 12000 లు ఇస్తానని ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. అన్ని రకాల దాన్యానికి బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదన్నారు.తమ సమస్యలు తీర్చాలంటూ20 వేల మందిసమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తుంటే వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గురుకులల్లో 60 మంది విద్యార్థులు చని పోవడం జరిగిందని వాటిపై ఇంతవరకు విచారణ జరుపలేదన్నారు. హై కోర్టు మొట్టికాయలు వేసిన కేవలం కేటీఆర్ ను ఇరుకున పెట్టి అరెస్టు చేయడానికి మాత్రమే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేవలం ప్రణాళికలకు మాత్రమే పరిమితం అయ్యాడని అభివృద్ధి పనులకు ఇంత వరకు జీవో రాలేదని అన్నారు. కడియం అభివృద్ధి కొరకుపార్టీ మారలేదని కేవలం ఆయన వ్యక్తిగత ప్రయోజనాలకె మారాడన్నారు.బీఆర్ఎస్ పార్టీ పేరుతో పార్టీ నాయకుల కష్టంతో గెలిచిన కడియం శ్రీహరికి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,జిల్లా నాయకులు కనకం గణేష్,గుర్రం ఏసుబాబు, గుర్రం శంకర్,మాతంగి దేవయ్య,చింత శ్రీను, గుర్రం చిట్టిబాబు,బాబు,యూత్ నాయకులు గుండె మల్లేశం,ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహిళా కమిటీ



పరకాల, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి బిఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా కమిటీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా హనుమకొండలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో మహిళా కమిటీ మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి, మహిళ నాయకురాలు ఇర్ల పాపా, సౌందర్య, వసంత, సైహిన్, రాణి, జారిన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

### అమ్మ వారిని దర్శించుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు



హనుమకొండ, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య , నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకొని బుధవారం శ్రీ భద్రకాళి అమ్మ వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. బుధవారం ఉదయం నుండి అమ్మ వారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ధర్మదర్శనం, అతి శ్రీఘ్రదర్శనం, విశిష్ట దర్శనం ఏర్పాట్లతో పాటు భక్తులకు సరి పడు విధంగా ప్రసాదములు తయారీ, మంచి నీటి ఏర్పాట్లు తదితర వసతులు ఈఓ శేషు భారతి ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో మట్వాడ సిఐ గోపి, ఎస్ ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని , మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేనూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే దంపతులు శ్రీ భద్రకాళి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వి చ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈఓ శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు లు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. పూజానంతరం ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మ వారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదాలు అందచేశారు.



# పరకాలలో సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ













పరకాల రూరల్ జనవరి 1 మేజర్ న్యూస్: నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా నిలుస్తు ప్రజల సమస్యలపై ప్రత్యేక కథనాలతో ప్రచురిస్తున్న పత్రిక సూర్య దినపత్రిక అని పలువురు అధికారులు మరియు డాక్టర్స్ ప్రజా ప్రతినిధులు కొనియాడారు. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలో సూర్య దినపత్రిక ‘2025‘ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పరకాల రూరల్ నడికుడ మండల రిపోర్టర్ గడ్డం బాలరాజు. ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. పలు ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ ఉన్నత అధికారులు మరియు పలువురు బి ఆర్ ఎస్ బిజెపి. ముఖ్య నాయకులు పరకాల ప్రముఖ డాక్టర్స్ సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. సూర్య దినపత్రిక కాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్య దినపత్రిక వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ బచ్చు పురుషోత్తం హాజరయ్యారు. పలువురు సూర్య దినపత్రిక పాఠకులకు పాత్రికేయులకు యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.





## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ ప్రతినిధి, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ ప్రజాభవన్ లో నేడు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బంక సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్ ను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లడిస్తూ ఈ సంవత్సరం ఆర్థిక ఆరోగ్యంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తూలి తూగాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, నాయకులు కోన శ్రీకర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, బంక చంద్ర శేఖర్, రాజేశ్వరి , ఇందిరా , కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల ,జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య: నూతన సంవత్సరం సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, మాజీ ప్రజా ప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు కార్యకర్తలకు, యువతీ, యువకులకు,ఉద్యోగులకు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆశయాలు లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అందరూ అడుగుపెట్టాలని వారు ఆకాంక్షించారు. ఆ భగవంతుడు ప్రజలను ఎల్లపుడు క్షేమంగా చూడాలని ఈ నూతన సంవత్సరం ప్రజలందరికి మరిన్ని విజయాలు అందించాలని కోరుకున్నారు.





# ఆరోగ్యదర్శిని వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ



హనుమకొండ , జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య: ఆరోగ్యదర్శిని 10వ వార్షికోత్సవ సంచికను, నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ , వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ హోమియో వైద్యుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆరోగ్యదర్శిని పక్షపత్రిక పదేళ్లుగా నిర్విరామంగా వెలువరించడం అభినందనీయమన్నారు. అలాగే ఉచిత హోమియో క్యాంపులు నిర్వర్తిస్తూ ప్రజలకు హోమియోపతి పై అవగాహన కల్పించడంలో విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ ఒకవైపు వైద్యం చేస్తూనే మరొకవైపు ఆరోగ్య దర్శిని పక్షపత్రికను 10 సంవత్సరాలుగా కొనసాగించడం హర్షనీయమన్నారు. సమాజానికి విలువైన ఆరోగ్య సూచనలు ఇచ్చే ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

ఇటువంటి ఆరోగ్య సమాచార పత్రిక 10 సంవత్సరాలుగా డాక్టర్ శ్రీధర్ సంపాదకత్వంలో మన వరంగల్ నుంచి వెలువడుతుండడం అభినందనీయం అన్నారు. నూతన సంవత్సరము అందరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఆనందంగా జీవించాలని తెలిపారు.అనంతరం ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచమంతా ఆరోగ్యం గురించి పరితపిస్తూ అనారోగ్యం గురించి కలత చెందుతుందన్నారు. నేడు వస్తున్న వ్యాధులకు రూ.వేల నుండి లక్షల రూపాయలు ఖర్చు అయినా కూడా కొన్ని సమస్యలు నయం కావడం లేదన్నారు . ఇప్పుడు ఇప్పుడే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గం గురించి అన్వేషిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత సరళ వైద్య విధానాలకు రోజురోజుకీ ఆధరణ పెరుగుతుంది అన్నారు. ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ యొక్క ఆరోగ్య దర్శిని పక్షపత్రికను నడపడం జరుగుతుందన్నారు. ఈ ప్రయాణంలో సహకరిస్తున్నటువంటి పాఠకులకు, మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి విజయ్, దేవేందర్ రెడ్డి , మహేందర్ రెడ్డి, పీ.విజయ్, రాజు ప్రసాద్ , రాజు, వెంకట్, రాజేందర్, సతీష్, సంతోష్, కోమాకుల మధు, కోచ్ కూరపాటి రమేష్, పెరుమాండ్ల వెంకట్, రాజు, కృష్ణ, రాజిరెడ్డి, మోహన్ రావు, బిక్షపతి, శశి, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



## బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కన్వీనర్ దుప్పటి భద్రయ్య

గణపురం రూరల్, జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య: గ్రామస్థాయిలో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కన్వీనర్ దుప్పటి భద్రయ్య అన్నారు. బుధవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ పల్లి గ్రామంలో 127 బూత్ కమిటీ సమావేశం నిర్వహించగాఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎస్సీ మోర్చా రాష్ట్ర కన్వీనర్ దుప్పటి భద్రయ్య, గణపురం మండలం మాజీ బిజెపి మండల అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య మండల ఉపాధ్యక్షులు జెట్టి శివ, కుక్కముడి రమేష్, మిట్ట కుమార్ లు హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని అన్నారు.

ఈ సందర్భంగా బూత్ కమిటీలను ఎన్నుకున్నారు.(125)బూత్ దూడపాక సతీష్ (121)బూత్ ఇసంపెల్లి భారతి సంపత్,(123)బూత్ అధ్యక్షులు రాణి మేకల సమ్మయ్య దుబ్బపల్లి గ్రామానికి చెందిన బోనగాని రాజశేఖర్ ఆధ్వర్యంలో 127 బూత్ గాజుల జశ్వత్, రేగళ్ల సిద్ధూ నియమించారు. నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ సభ్యులకు మంద మహేష్ మాదాస్ మొగిలి లు శుభాకాంక్షలు తెలిపారు.



# శుభాకాంక్షలు తెలుపుకున్న పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి (జనవరి 1 )2025 సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని అనిల్ రావు స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నిటి అనిల్ రావు ని మరియు పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నారు.2025 నూతన సంవత్సరం పురస్కరించుకొని స్వీట్లు తినిపించి అనిల్ రావు, జాటోత్ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు పర్వతగిరి మండల కాంగ్రెస్ కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, పర్వతగిరి మండల సీనియర్ నాయకులు మాసాని యాకూబ్, నరుకుడు రవీందర్, బోట్ల కనకరాజు, బొట్ల వీరస్వామి, జిల్లా కనుకయ్య, సైదులు, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు

# స్టేషన్ ఘనపూర్ లో ఘనంగా శౌర్య దివస్

స్టేషన్ ఘనపూర్,జనవరి1,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో భీమా కోరే గావ్ విజయ్ దివస్ కార్యక్రమం బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ అక్కినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనవరి ఒకటి 1818లో పీష్వాల దుర్మార్గ పాలన కొనసాగిందన్నారు. అమానవీయమైన అస్పృశ్యత అంటరానితనం అమలు చేస్తున్న రోజుల్లో అవమానాలు భరించలేక కనీసం మానవ హోదా కూడా ఇవ్వకుండా అణచివేస్తున్న పీష్వాలను స్వేచ్ఛ సమానత్వం కోసం భీమా నది ఒడ్డున 28 వేల పీష్వా సైన్యంతో 300 మహర్ చమర్ బహుజన వీరులు పీష్వా సైన్యాన్ని ఓడించి విజయం సాధించిన రోజు ఈ రోజు అని పేర్కొన్నారు. పోరాడిన అమరవీరుల విక్టరీ పిల్లర్ కు వారి అమరత్వాన్ని కొనియాడుతూ అమర వీరుల ఆశయాలు సాధించాలని కోరుతూ నివాళులర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నలిమెల నాగరాజు మాదిగ, గాదె పృథ్వి, చాడ ఏలియ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీడి



రమేష్ కుమార్, బీఎస్పీ మండల అధ్యక్షుడు నారబోయిన రాజు, కుంభోజు సందీప్, జేఏసీ నాయకులు కలకోల సుధాకర్, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం తో సెల్ఫీ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

## 23వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 01 మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సెల్ఫీ దిగుతూ సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యోగులు నిరసన తెలిపారు. ఎస్ఎస్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 23 రోజులకు చేరింది. సీఎం రేవంత్ రెడ్డి మాస్క్ ధరించిన ఉద్యోగితో ఫొటోలు దిగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజే షన్ చేయాలని, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనం తో కూడిన ప్రసూతి సె లవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.




ప్రభుత్వ మ హిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవు లు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేస్తున్నా



మన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ చే యాలని, లేనిపక్షంలో పే స్కేల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, మహేందర్ రెడ్డి, చంద్రకళ, నరేష్, రాజు, తిరుపతి, సుదర్శన్, కనకలక్ష్మి, సతీష్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు.బుధవారం





సంగెం మండలం పల్లరుగూడ గ్రామంలో, చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట, జీడిగడ్డ తండా, కొనాపురం గ్రామాల్లో నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా



లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లా మొత్తానికి 79 శాతం సర్వే నమోదైందని,సర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి సర్వేను వేగంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల ఆదరణ పొందుతున్న సూర్య దిన పత్రిక

### పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, డాక్టర్ రాజేశ్వరప్రసాద్, డాక్టర్ లలితా దేవి

పరకాల, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య: పజలకు, ప్రభుత్వానికి వారిధిగా ఎప్పటికప్పుడు సూర్య దిన పత్రికలో వార్తలు ప్రచరిస్తూ ప్రజలు, పాఠకుల ఆదరణ అభిమానాలు సూర్య దిన పత్రిక పొందుతుందని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, డాక్టర్ రాజేశ్వర ప్రసాద్, డాక్టర్ లలితాదేవి లు అన్నారు. బుధవారం సూర్య దిన పత్రిక 2025 నూతన క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వార్తలు క్షణాల్లో చేరవేస్తూ సంచలన కథనాలు , సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య దిన ప్రతిక ముందుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ బి. పురుషోత్తం, పరకాల రూరల్ రిపోటర్ గడ్డం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.









# డ్రగ్స్ గంజాయిలతో యువత భవిషత్తు అంధకారం చేసుకోవద్దు

## పలు దుకాణాల్లో తనిఖీలు : ఎస్ఐ జక్కుల సతీష్

వెంకటాపూర్(రామప్ప) జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని తాళ్లపాడ్ సెంటర్లో బుధవారం పలు వ్యాపార దుకాణాల్లో (రాంబో శునకం) డాగ్ స్క్వాడ్ బృందంతో గంజాయి మరియు డ్రగ్స్ నిర్మూలనకై ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించిన ఎస్సై జక్కుల సతీష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దూరంగా ఉండాలన్నారు. గంజాయి సాగు విని





యోగం రవాణాకు పాల్పపడితే తీవ్రమైన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. గంజాయి మరియు డ్రగ్స్ వినియోగం,రవాణాపై పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు. గంజాయి , డ్రగ్స్ వలన వ్యక్తిగతంగా తమకు మరియు సమాజానికి కలిగే నష్టాలను గుర్తించాలని వాటిని సంపూర్ణంగా నిర్మూలించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డాగ్స్ బృందం మరియు ఏ ఎస్ ఐ, ఏ ఆర్ కానిస్టేబుల్ బృందం పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి ని జయప్రదం చేయండి

### ఈ నెల3 న హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునిచ్చిన రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరంగల్ ఇన్చార్జి వేములకొండ సంపత్



వరంగల్ ప్రతినిధి జనవరి1 మేజర్ న్యూస్ (సూర్య): సావిత్రిబాయి పూలే 194వ వర్ధంతి సందర్భంగా బిఎస్అర్ కేఎస్ ఆధ్వర్యంలో హైదారాబాద్ నగరం లో మహాసభను నిర్వహించడం జరుగుతుందని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార, వరంగల్ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి వేములకొండ తెలిపారు.భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న సమీక్షంలో హైదరాబాద్ లోని ఏఎస్ రావు నగర్ లైబ్రరీ హాల్ లో నిర్వహించడం జరుగుతుంది. సావిత్రిబాయి పూలే 194వ వర్ధంతి మహాసభను కార్మిక సంఘం రాష్ట్ర నాయకుల అబిప్రాయం మేరకు ఈ నెల 3న శుక్రవారం రోజున చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరిగే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల, మండలాల,గ్రామాల కార్మిక నాయకులు హైదరాబాద్ కు తరలిరావాలి జయప్రదం చేయాలని వేములకొండ సంపత్ విజ్ఞప్తి చేశారు.

## మాజీ శాసనసభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట, జనవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని కలిసి కార్మిక వర్గం తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యంతో ఉండాలని శుభాకాంక్షలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మేడిద శ్రావణ్ ,మేడిద ప్రశాంత్ సిరిమిండ్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు



## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



గణపురం,జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన చిలుమోజు కృష్ణ (26) ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం జరిగింది . కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండల కేంద్రంలోని కొత్తపల్లి సమీపంలో చిలుమోజు కృష్ణ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఇంట్లోకి కుటుంబ సభ్యులు వెళ్లడంతో ఉరి వేసుకుని కృష్ణ కనబడడంతో కుటుంబ సభ్యులు కాలనీవాసులకు సమాచారం అందించారు. వెంటనే గణపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కృష్ణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.నూతన సంవత్సరం రోజు కృష్ణ మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి కృష్ణ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడు గత రెండు సంవత్సరాల క్రితమే ప్రేమ వివాహం చేసుకోగా భార్య దీపిక ,2 సంవత్సరాల కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశలించిన ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ మండలంలోని మొగిలిచర్ల,గొర్రెకుంట,విశ్వనాధపురం గ్రామాలలో ఈనెల 5వ తేదీన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయనున్న సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను,సభ స్థలాన్ని అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్, కొండేటి కొమురా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, దూపాకి సంతోష్,ల్యాదల్ల సంపత్, సుదర్శన్,దౌడు భరత్,ప్రవీణ్,జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## జంగా రాఘవరెడ్డి సుజాత దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సందెల విజయ్ కుమార్



కాజీపేట జనవరి 1 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని మడికొండ ప్రాంతానికి చెందిన 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నుండి కార్పొరేటర్ గా పోటీ చేసిన సందెల విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఆయిల్ మరియు సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి వారి సతీమణి సుజాత ను కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛ అందజేసి ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, ఇమ్మడి బాబు, కాసర్ల నగేష్, సత్యవరం మధుకర్, గంగుల రాజిరెడ్డి, మహిళా నాయకురాలు మద్దెల శోభ, అర్చన, ప్రగతి, ఇమ్మడి నాగరాజు, సురేందర్, దేవర రమేష్, శివాజీ, సాయిరాజ్, మాచర్ల శేఖర్, సమ్మయ్య, ఇమ్రాన్, ప్రేమ్, మాస్ ప్రశాంత్, అఖిల్ పాల్గొని జంగా రాఘవరెడ్డి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి



భూపాలపల్లి టౌన్ జనవరి 01 మేజర్ న్యూస్ సూర్య: మంగళవారం రాత్రి భూపాలపల్లి శాంతినగర్ సమీ పంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాజుల వెంకటయ్య (52) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులకు కథనం ప్రకారం గణేష్ చౌక్ నుండి శాంతినగర్ కు కిరాణం షాప్ కు వెళ్ళి తన ఇంటికి వస్తున్న క్రమంలో బాంబుల గడ్డ కు చెందిన చంటి శ్రీ కాంత్ అనే వ్యక్తి తన వాహనాన్ని అతివేగంగా నడిపి వెనుక నుండి ఢీకొట్టడంతో వెంకటయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు మృతునిభార్య గాజుల ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సివిల్ సప్లాయి హమాలీల నిరవధిక రిలే దీక్షలు



చిట్యాల, జనవరి 1 మేజర్ న్యూస్: తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులు సమ్మె బాట పట్టారు. బుధవారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ముందు నిరవధిక దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలి సంఘం నాయకుడు సరిగొమ్ముల సురేష్ మాట్లాడుతూ గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి 2 సంవత్సరాలకు ఒక సారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జి.ఓ. విడుదల చేసిందన్నారు. ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించి హమాలీ రేట్లు పెంచాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు క్వింటాల్ కు 26 నుండి రూ.35/-లకు పెంచాలి. ఈ యస్ ఐ సౌకర్యం కల్పించి,హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. బోనస్ రూ. 6500 నుండి రూ. 10,000 లకు పెంచి చెల్లించాలన్నారు. రిటరైన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సౌకర్యం కల్పించి, హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించి, యూనిఫాం కుట్టుకూలి రూ. 1300 నుండి 2 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు ఆరేపల్లి సమ్మయ్య, గుర్రపు నర్సయ్య, దాసారపు సాంబయ్య, శీలపాక నాగ రాజు, మొలుగూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కత్తి వేణును ఘనంగా సన్మానించిన కంఠమమహేశ్వర సంఘం



### సంఘం బలోపేతంలో కత్తి వేణు ది కీలక పాత్ర

### 25 మంది సభ్యులకు ఒక్కరికి అరతులం చొప్పున బంగారం అందజేత

వర్దన్నపేట,01జనవరి(మేజర్ న్యూస్ సూర్య): వర్దన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని కంఠమమహేశ్వర సంఘం ఇల్లంద ఆధ్వర్యంలో సంఘం కోశా. దికారి కత్తి వేణు ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. బుధవారం వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ గౌడ కమ్యూనిటీ హాల్ లో కంఠమమహేశ్వర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం బలోపేతం కోసం కృషి చేసిన కత్తి వేణు ను సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ గత ఇరవై ఏళ్ళుగా కంఠమమహేశ్వర సంఘం బలోపేతం కోసం కృషి చేస్తూ సభ్యులందరిని సమన్వయపరుస్తూ సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు.అనంతరం వేణు మాట్లాడుతూ సంఘం బలోపేతం చేసేందుకుగాను సభ్యులు అనునిత్యం ప్రోత్సహించారని వారి సమన్వయంతోనే సంఘం ఆర్థికంగా నిలదొక్కుకుందని తెలిపారు. ఈ ఏడాది 25 మంది సభ్యులకుఒక్కొక్కరికి అరతులం బంగారం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో



కంఠమమహేశ్వర సంఘం సభ్యులు గౌడిశాల శ్రీనివాస్,పెదగోని కవిరాజు,సట్ల కుమారస్వామి,సట్ల నర్సింహులు,గడ్డం సమ్మయ్య, పల్లె సతీష్,సట్ల సదానందం,జనగాం సతీష్,బూర సంపత్,మడ్డి రాజయ్య,మడ్డి సుధాకర్,మడ్డి రాజ్ కుమార్,మడ్డి శివ,గడ్డం కుమారస్వామి,సట్ల కుమారస్వామి,గడ్డం రణదీర్,సట్ల రాజు,పోశాల సంతోష్,బొల్లెపల్లి సతీష్,సమ్మెట రాజు,సమ్మెట వెంకటేశ్వర్లు,కంఠమమహేశ్వర సంఘం సభ్యులు పాల్గొన్నారు



## చీరలు పంపిణీ చేసిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య



జఫర్ గడ్, జనవరి 1 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో షాలోమె మినిస్ట్రీస్ చర్చిలో బుధవారం నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ముఖ్యయఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అలాగే క్రిస్టియన్స్ మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం ఏదైనా మతం ఏదైనా అన్ని కుల మతాలకు సమాన గౌరవం లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం అందరినీ సమానంగా చూస్తూ కలుపుకుని ముందుకు కదులుతూ పండుగ పూట ప్రతీ ఒక్కరు కొత్త బట్టలు వేసుకోవాలని ఒకరికొకరు ఆత్మీయతలు,ఆనందాలు పంచుకోవాలని పేదరికం అన్నది పండుగ పూట ఏ ఒక్క కుటుంబాల్లో కూడా కనబడకుండా ఉండాలన్న గొప్ప సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం నూతన సంవత్సరం సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులకు బట్టల పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ క్రిస్టఫర్ నమోమి క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

## నాపాక సర్వతో భద్ర ఆలయ జాతర పోస్టర్ ఆవిష్కరణ



చిట్యాల డిసెంబర్ 1 మేజర్ న్యూస్: మండలంలోని నైన్ పాక గ్రామంలో ఉన్న నాపాక సర్వతోభద్ర దేవాలయ జాతర పోస్టర్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, బుధవారం ఆవిష్కరించారు. నాపాక సర్వతో బద్ర దేవాలయం ముందు ఈ నెల తొమ్మిది, పది, పదకొండు తేదీలలో జాతర జరగనుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్, ఆలయ కమిటీ చైర్మన్ యాదండ్ల రాజయ్య, చెలుకూరి రాజయ్య, తొట్ల ఎర్రయ్య, ముద్దంగుల ఐలయ్య, కాశిపాక కమల, నక్క భాస్కర్, చిలుకల రాయకొముురు, గుర్రపు తిరుపతి, కంకణాల శంకర్, తొట్ల రాజయ్య వావిళ్ళ రాములు, జంగ రవి, కావటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎమ్మెల్యేలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

స్టేషన్ ఘనపూర్, జనవరి1,మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యను, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీబాబా, మామిండ్ల శ్రీనివాస్, మహేష్, యూనిస్, గుర్రం శ్యామ్ కుమార్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు









## నల్లబెల్లి లో పెంతకోస్తు చర్చ్‌లో నూతన సంవత్సర వేడుకలు

వర్ధన్నపేట. జనవరి01(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలం లోని నల్లబెల్లి గ్రామంలో ఏక్ లేషియా పెంతుకోస్తు చర్చిలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రతి ఒక్కరిని సోదా భావంతో గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి స్వీట్ మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం పేదవారికి బట్టల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం చేసి పండ్లు పంపిణి చేశారు. క్రీస్తు చెప్పిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. మనస్సు మార్చుకొని క్రీస్తు బోధలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏలియా శారమ్మ, పుల్లయ్య సమాధానమ్మ , రజిత కుమార్, కరుణాకర్ విజయ, భాస్కర్ నవ్య జ్యోతి, కొమురయ్య వెంకటమ్మ, దయాకర్ కృష్ణవేణి, బాబన్న స్వరూప, పూలమ్మ సౌజన్య మధు,ఏలియా రజిత, మానస కుమార్,మౌనిక సునీల్, స్వర్ణ రమేష్,రూతమ్మ, బక్కమ్మ, గోలి పులమ్మ, క్రిస్టఫర్ పోలమ్మ, శోభ గోపాల్, శృతి, బిర్రు మమత, మనోహర్, కొమరమ్మ, మనీలా పెర్మయ్య, అవంతిక, సంఘ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

### సభ్యులకు స్వీట్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు వెల్లువ



హన్మకొండ ప్రతినిధి, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కేక్ కట్ చేసి



సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన క్లబ్ బాధ్యులు. అనంతరం సభ్యులకు నూతన సంవత్సరం సందర్భముగా స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గాకరపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, యంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు ఎండీ నయీంపాషా, కమటం వేణుగోపాల్, మంచాల రాజు,వివిధ యూనియన్ల నేతలు, డెస్క్, ఫోటో, వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జనగామ అడిషనల్ ఎస్పీ గా చేతన్

### బుధవారం బాధ్యతలు స్వీకరించారు





జనగామ, సూర్య ప్రతినిధి,జనవరి 1(మేజర్ న్యూస్): జనగామ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏ ఎస్ పి) గా పండరి చేతన్ నితిన్ ఐపీఎస్ ఆఫీసర్ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జీవో జారీ చేయగా ఈరోజు బుధవారం జనగామలో ఆయన అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు . రాష్ట్రవ్యాప్తంగా పదిమంది ఐపీఎస్ ఆఫీసర్లను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1738 ప్రకారం జనగామ ఎస్పీగా చేతన్ నితిన్ జనగామ అడిషనల్ ఎస్పీగా నియమిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది . బుధవారం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చేతన్ నితిన్ జనగామ జిల్లా ప్రజలకు అయిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, శాంతి, భద్రతలను కాపాడుతూ పోలీసులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందాలని ఆయన కోరారు . బుధవారం జనగామ కు చేరుకున్న ఐపీఎస్ చేతన్ నితిన్ కు జనగామ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రాజమహేంద్ర నాయక్ తో పాటు ఇతర పోలీసు అధికారులు పుష్పగుచ్చాలు అందజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జనగామ జిల్లా పోలీసు అధికారులను పరిచయం చేసుకుంటూ తన పరిచయాన్ని అందజేస్తూ జిల్లా స్థితిగతులను, శాంతి పర్యవేక్షణలను అడిగి తెలుసుకుంటూ అధికారులకు అడిషనల్ ఎస్పీ చేతన్ పలు సూచనలు చేశారు



## గుండెపోటుతో యువకుడు మృతి

కమలాపూర్ జనవరి 1 మేజర్ న్యూస్ సూర్య :హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన ఆకునూరి రాకేష్ గుండెపోటుకు గురై ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుండగా మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకునూరి రాకేష్ (25) ఓ ఫైనాన్స్ కంపెనీలో 2024 జనవరి నెలలో 75,000 రూపాయలు తీసుకున్నాడు. నెలకు 4550 రూపాయలు తో మొత్తం 24 నెలలు కట్టాలి. గత నాలుగు నెలలుగా ఆకునూరి రాకేష్ ఆర్థిక ఇబ్బందులతో కట్టలేకపోయాడు. అప్పు కట్టాలంటూ ఫైనాన్సు వారు రోజు ఇంటికి వచ్చి ఇబ్బందులకు గురి చేయడంతో మానసికంగా నలిగిపోయి అనారోగ్యం బారిన పడ్డాడు. ఫైనాన్స్ కంపెనీ వారి వేధింపులు తట్టుకోలేక గూడూరు గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్ళిన అక్కడికి వచ్చి కూడా ఇబ్బందులకు గురి చేశారని ఆయన భార్య వైష్ణవి తెలిపారు. డిసెంబర్ 30 తేదిన శ్వాస సరిగా రావడం లేదని చెప్పడంతో 108 ద్వారా ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లామని అక్కడ చికిత్స తీసుకుంటుండగానే 31 తేదిన సాయంత్రం సమయంలో రాకేష్ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించినట్లు వైష్ణవి తెలిపారు. నా భర్త మృతికి కారణమైన ఫైనాన్స్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో వైష్ణవి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వంగపల్లి గ్రామానికి చెందిన ఆకునూరి రాకేష్ కుటుంబ సభ్యులు తమకు ఎటువంటి ఫిర్యాదు ఇవ్వలేదు. ఫిర్యాదు అందితే విచారణ జరిపి చర్యలు చేపడతాం .

## ఊరుగొండలో రోడ్డుప్రమాదం

దామెర సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని ఊరుగొండ నేషనల్ హైవే లో బుధవారం రోజున హసన్ పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన మైలగాని మల్లేశం వయస్సు58 సంవత్సరములు డ్రైవర్ వృత్తిని కొనసాగిస్తున్న సమయంలో తన విధులు ముగించుకొని ఇంటికి టూ వీలర్ పై వెళ్తుండగా,ఊరుగొండ గ్రామ శివారులోకి రాగానే వెనక నుంచి ఖీఖి 03ఊౄ8782 నెంబరు గల కారు వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో మల్లేశంకు తీవ్ర గాయాలు కాగా వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా,అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని భార్య శారద ఫిర్యాదు చేయగా, ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మాలోత్ కవిత జన్మదిన వేడుకలు



ఇనుగుర్తి, జనవరి 01, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద బుధవారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ మాలోత్ కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మాలోత్ కవితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జాటోత్ హరిచంద్,దార్ల రాముర్తి,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఊకంటి యాకుబ్ రెడ్డి,పింగిలి శ్రీనివాస్,బొబ్బిలి మహేందర్ రెడ్డి,బేతమల్ల మనోజ్,గండు నాగన్న మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటిగ్రేటెడ్ , కేంద్రియ విద్యాలయం స్కూల్స్ కి పక్కా భవనాలు -ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట,జనవరి 1,మేజర్ న్యూస్ (సూర్య): చెన్నారావుపేట మండలం అమినాబాద్ గ్రామంలో నిర్మాణం చేయనున్న తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు కేంద్రియ విద్యాలయం స్కూల్స్ ఏర్పాటు చేయనున్న స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి . ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వము విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు.అందులో భాగంగానే త్వరలోనే పిల్లలకు ఒకే సముదాయంలో అన్ని తరగతులకు సంబంధించిన పాఠశాలలు, వసతి గృహాల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, కేంద్ర విద్యాలయం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తుంది. ఇందుకోసం అణువైన స్థలాలను పరిశీలించటం జరుగుతుంది అన్నారు. త్వరలోనే ఇట్టి భూమిలో భూమి పూజ చేసుకోవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే తో పాటు రెవెన్యూ అధికారులు, మండల నాయకులు ఉన్నారు..

# కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా రూపుదిద్దుకోనున్న ఇనుగుర్తి సర్కారు బడి






**రూ. 7 కోట్ల నిధులతో త్వరలోనే ఏర్పాటు కానున్న ఇనుగుర్తి సర్కార్ బడి**

**సొంతంగా 1 కోటి రూపాయలను సర్కార్ బడికి వెచ్చిస్తామన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**త్వరలోనే పనులు ప్రారంభమయ్యే విధంగా అధికారులతో సంప్రదింపులు**

ఇనుగుర్తి, జనవరి 01, మేజర్ న్యూస్ (సూర్య): కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇనుగుర్తి సర్కార్ బడికి నూతన భవనాన్ని ఏర్పాటు చేస్తానని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.బుధవారం ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.7 కోట్ల నిధులతో కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇనుగుర్తి సర్కార్ బడిని మారుస్తానని అందుకు అయ్యే ఖర్చులో సొంతంగా కోటి రూపాయలను వెచ్చిస్తానని ఈ సందర్భంగా అన్నారు.గ్రామంలో సిసి రోడ్లను వేస్తున్న కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంతో పాత రోడ్లను తొలగించకుండా అదే స్థానంలో కొత్త రోడ్లను వేయడంతో రోడ్డుకు ఇరువైపులా ఉండే ఇండ్లు క్రిందికి అవడంతో వర్షాకాలంలో వరద నీరు ఇంట్లోకి చేరి బురద మయం అయ్యి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.కొత్తగా రోడ్లు వేసే కాంట్రాక్టర్లు పాత రోడ్లను పూర్తిగా తొలగించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వద్దిరాజు కిషన్,పెద్ద వెంకన్న,చిన్న వెంకన్న,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 01, మేజర్ న్యూస్(సూర్య):నూతన సంవత్సరం (2025 )పురస్కరించుకుని ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా"భూక్య మురళి నాయక్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి. కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.



# మత్తు పదార్థాలను మద్యం బెల్టు షాపులను రద్దు చేయాలి.







### సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు డిమాండ్.

మహబూబాబాద్ టౌన్, జనవరి 01, మేజర్ న్యూస్(సూర్య):మత్తు పదార్థాలు మద్యం బెల్టు షాపులను రద్దు చేయాలని బుధవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఎక్సైజ్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రావుల రాజు. సమ్మెట రాజమౌళి. మాట్లాడడం జరిగింది. మహబూబాబాద్ పట్టణంలో మత్తు పదార్థాలు మందు బెల్ట్ షాపులు ద్వారా అమ్మడం వలన ఎప్పుడు పడితే అప్పుడు దొరుకుతుంది కాబట్టి యువత రోజురోజుకు చెడిపోతున్న పరిస్థితి కనబడుతుంది. దీనిని అరికట్టవలసిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. డిగ్రీలు పీజీలు చదువుకొని ఉద్యోగ అవకాశాలు లేక మందుకు మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణరాష్ట్రాన్ని మందు రాష్ట్రంగా తయారు చేసింది ప్రభుత్వాన్ని ప్రశ్నించిన గొంతుకలకు సగము ఆదాయం మందు తోటే వస్తుందని జవాబు ప్రభుత్వం చెప్పేది దీనివల్ల అనేకమంది మందు తాగి మరణించారు దాడులు దౌర్జన్యాలు దొంగతనాలు మహిళలపై అఘాయిత్యాలు జరిగినవి ఎన్నోసార్లు మహిళలు పోరాటాలు చేసిన ఫలితం రాలేదు. కాబట్టే మహిళాలోకం ప్రభుత్వాన్ని గద్దె దింపక తప్పలే. ఇప్పుడొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మత్తు పదార్థాల మీద బెల్టు షాపుల మీద ఉక్కు పాదం మోపుతామని చెప్పి ఒక సంవత్సర కాలం అవుతుంది.గత ప్రభుత్వంలో రాత్రి 10 గంటలదానక షాపులు ఉంటే ఈ ప్రభుత్వంలో 12 గంటల దాకా షాపులలో మందు అమ్ముతున్నారని విమర్శించారు. యువత పక్కదారి పట్టకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. వెంటనే మత్తు పదార్థాల మీద ఉక్కు పాదం మోపి మందు బెల్టు షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనివెడల సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీపిరి యాకయ్య. దేవత్ హేమ నాయక్. చాగంటి భాగ్యమ్మ .తోట శ్రీనివాస్. ఇల్లుటూరి లాలయ్య. పులుగుజు వెంకన్న. పంజాల ఉపేంద్ర. తేలూరి వీరభద్రం. నూనె శ్రీనివాస్. రేఖ దేవేందర్. తోటయాకన్నా. నలమాస వెంకన్న. ఓరుసు మల్లేష్. బానోతు బాబు. భద్రాషి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

డోర్నకల్, జనవరి0 1, డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ముత్యాలమ్మ గుడి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ముందుగా డోర్నకల్ మండల పట్టణ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నూతన సంవత్సరం 2025 నూతన క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్ మాట్లాడుతూ డోర్నకల్ ప్రజలు ఇందిరమ్మ మా రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్, రాష్ట్ర ఫైనాన్షియల్ డైరెక్టర్ మాలోత్ నెహ్రు నాయక్ నాయకత్వంలో నూతన సంవత్సరంలో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాదా శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, బానోత్ దేవ్ సింగ్ నాయక్, పాషా, బోడ





హరిలాల్,ఎడమ కంటి రవి, దాసరి నాని యాదవ్,బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు రెడ్డబోయిన భాస్కర్, ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి కొండా సురేఖ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్



మహబూబాబాద్ టౌన్, జనవరి 01, మేజర్ న్యూస్(సూర్య):నూతన సంవత్సరం (2025 )పురస్కరించుకుని రాష్ట్రదేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు రామచంద్ర రెడ్డి ఉన్నారు.

### జెఈఈ,నీట్ నిరుపేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



వరంగల్ ప్రతినిధి జనవరి1 మేజర్ న్యూస్ (సూర్య) జెఈఈ,నీట్ మెయిన్స్ పరీక్షలకు సంసిద్ధులవుతున్న నిరుపేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అందజేశారు. వరంగల్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన బాలబాలికలు ప్రభుత్వ కాలేజీల్లో చదువుతూ ఇంజనీరింగ్,మెడికల్ సీట్లు సాధించాలనే తపనతో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారికి ఇతరుల ద్వారా విద్యార్థుల యొక్క కుటుంబ పరిస్థితులను తెలుసుకొని అవసరమైన పుస్తకాలను వద్దిరాజు రవిచంద్ర అతని సోదరుల తో కలిసి పంపిణీ చేశారు.ఎంపీ రవిచంద్ర తండ్రి నారాయణ 18వ వర్ధంతి వారి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తండ్రి నారాయణ జ్ఞాపకార్థం విద్యార్థులకు పుస్తకాలు అందజేసామని తెలిపారు.అలాగే విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్న వనం మహేందర్, చందా మనోహర్ లను వద్దిరాజు సోదరులు అభినందించారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

కురవి జనవరి 1,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండలం తట్టుపల్లి గ్రామం లో కాలిన గాయాలతో బోనాల కళమ్మ అనే మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిందని కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్ తెలిపారు.ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం గత కొన్నిరోజుల క్రితం వేడి నీళ్ల కోసం పొయ్యి దగ్గరకు వెళ్లగా నైటీకి నిప్పు అంటుకొని మంటలు వ్యాపించాయి. మంటలు ఆర్పే క్రమంలో మంటలు అంటుకుని కళమ్మ భర్త రవి కి కూడా గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన బోనాల కళమ్మ ను అదే రోజు ఖమ్మం లో ని ఆరోగ్య హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తమ్ముడు దాసరి మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సతీష్ తెలిపారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

### సభ్యులకు స్వీట్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు వెల్లువ





హన్మకొండ ప్రతినిధి, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య:ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కేక్ కట్ చేసి సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన క్లబ్ బాధ్యులు. అనంతరం సభ్యులకు నూతన సంవత్సరం సందర్భముగా స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గాకరపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, యంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు ఎండీ నయీంపాషా, కమటం వేణుగోపాల్, మంచాల రాజు,వివిధ యూనియన్ల నేతలు, డెస్క్, ఫొటో, వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వ్యక్తి మృతి





కురవి జనవరి 1,మేజర్ న్యూస్ (సూర్య):ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సీరోలు మండల కేంద్రం లో బుధవారం చోటు చేసుకుంది.సీరోలు ఎస్ ఐ సి హెచ్ నగేష్ తెలిపిన వివరాల ప్రకారం%ొ% సీరోలు గ్రామానికి చెందిన ముడుసు విజయ్ కుమార్ (38) అనే వ్యక్తి వ్యవసాయం చేస్తూ తమ కుటుంబాన్ని పోషించేవాడు. తనకున్న వ్యవసాయ బావిలో నీటి పైపుని సరిచేస్తుండగా కాలు జారీ బావిలో పడి చనిపోయాడని తెలిపారు.మృతుని తల్లి ముడుసు మేరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ తెలిపారు.

# రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలి










మహబూబాబాద్ టౌన్, జనవరి 01, మేజర్ న్యూస్(సూర్య): టి జి ఎస్ ఆర్ టి సి సంస్థ ఆదేశానుసారం మహబూబాబాద్ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం డిపో మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జ్ డిటిఓ జయపాల్ రెడ్డి హాజరు అయినారు మరియు సాయి చరణ్ మరియు వెంకట్ రెడ్డి ఇట్టి కార్యక్రమములో పాల్గొన్నారు. శ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ అనేది ఒక అత్యున్నత సంస్థ అని ప్రజల సంస్థ అని కొని ఆడారు. మరియు డ్రైవర్లు ఎటువంటి ప్రమాదాలు లేకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని, వర్షాకాలం ,చలికాలంలలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని రోడ్డు సేఫ్టీ ముఖ్యమని ఆయన చెప్పారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్ల యొక్క స్కిల్ డ్రైవింగ్ వల్ల ఎటువంటి ప్రమాదాలు లేవని మున్ముందు కూడా ఎటువంటి ప్రమాదాలు లేకుండా డ్రైవింగ్ చేయాలని డ్రైవర్లకు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పాపిరెడ్డి, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది,ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.

### భీమా కోరేగావ్ యుద్ధ స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని స్థాపిద్దాం

**వి.సి.కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్**

**ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**



హన్మకొండ ప్రతినిధి, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య:వీరోచిత పోరాటం చేసిన భీమా కోరేగావ్ యుద్ధ చరిత్ర గురుంచి అవగాహన చేసుకొని కోరేగావ్ స్ఫూర్తితో, అంబేద్కర్ అందించిన ఓటు ఆయుధంతో బహుజన రాజ్యాన్ని స్థాపించాలని విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ లు పిలుపునిచ్చారు. 207 వ శౌర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం కొత్తూరు కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన భీమా కోరేగావ్ యుద్ధం - చారిత్రక దృక్పథం పై నిర్వహించిన సదస్సు లో వారు పాల్గొని ప్రసంగించారు. చరిత్ర తెలుసుకున్న వారే చరిత్రను సృష్టించగలరని అంబేద్కర్ చెప్పినట్లు దేశ నిజమైన చరిత్రను, బహుజన వీరుల వీరోచిత చరిత్రను తెలుసుకున్న నాడే భారతదేశంలో బహుజన రాజ్యం స్థాపించగలమని అన్నారు. బహుజన వీరుడు శివాజీ మహారాజ్, వారి వారసత్వ రాజులను కుట్ర పూరితంగా హతమార్చిన పీష్వా రాజ్యాంతో వీరోచిత పోరాటం చేసి విజయం సాధించిన చరిత్రను ఈ దేశ ప్రజలు తెలుకోవాలని అన్నారు. 1818 జనవరి 1 న సాధించిన ఈ విజయం రోజున దేశ ప్రజలు ప్రతి సంవత్సరం భీమా కోరేగావ్ వెళ్లి యుద్ధ వీరులకు నివాళులు అర్పిస్తారని, గత 200 ఏండ్లుగా దేశ వ్యాప్తంగా జనవరి 1 న శౌర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటారని అన్నారు. బ్రిటిష్ వారు సాధించిన అన్ని విజయాల్లో శూద్ర, అతిశూద్ర వీరుల పాత్ర కీలకమని అన్నారు. శివాజీ మహారాజ్, భీమా కోరేగావ్ వీరుల చరిత్రను ప్రజలకు తెలిపిన జ్యోతిరావు పూలే కు, ఆ యుద్ధ చరిత్ర స్ఫూర్తిని కొనసాగించిన బాబాసాహెబ్ అంబేద్కర్ లను దేశ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆనాడు భౌతిక యుద్ధం చేయాక తప్పలేదని, నేడు అంబేద్కర్ ఇచ్చిన ఓటు ఆయుధంతో బహుజన రాజ్యాన్ని స్థాపించాలని అన్నారు. దేశంలో ఏ పోరాటం జరిగినా అందులో శూద్ర ప్రజల త్యాగాలు ఉన్నాయని, దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటిన దేశ మూలవాసులకు న్యాయం జరగడం లేదని అన్నారు. దేశంలో వర్ణ వ్యవస్థ వల్లనే ఈ దేశం పరాయి పాలనకు గురైందని, శూద్రులు, అతిశూద్రులు విద్యకు, ఆస్తికి, అధికారానికి దూరమవడానికి కూడా వర్ణ వ్యవస్తేనని అన్నారు. శివాజీ, పూలే, నారాయణ గురు, పెరియార్, అంబేద్కర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో నిజమైన చరిత్ర తెలుసుకొని బహుజనులు బానిసత్వం వీడి రాజ్యాధికారం చేపట్టాలని అన్నారు. ఈ కార్యమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, కె యు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబు, బుద్ధిష్ట్ సొసైటీ కేంద్ర కమిటీ సభ్యులు మిద్దేపాక ఎల్లయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ సాగంటి మంజుల, ఎం 21 నాయకులు సంజీవ్, ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్, బి.సి ఉద్యోగ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ బుసుగొండ ఓంకార్, వివిధ సంఘాల నాయకులు నలిగింటి చంద్రమౌళి, మల్లికార్జున్, నరహరి, సంగాల స్వరూప, ఫరీద, తాటికొండ సద్గుణ, మామిడి రాకేష్, కొండి కృష్ణ గౌడ్, జూకంటి రవీందర్, నలబోల సంజయ్, అనిశెట్టి సాయితేజ అమరేందర్ పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం నెరవేర్చాలి



**టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి**

హనుమకొండ ప్రతినిధి, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కేంద్రం హన్మకొండలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా ఏకశిల పార్క్ దర్నా చౌక్ లో 27వ రోజు సమ్మె కొనసాగించారు. సమ్మె దీక్ష శిబిరాన్ని టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి, రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య లతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లు సమంజసమైనవని పాఠశాల విద్యాశాఖ పటిష్టానికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల చాలీచాలని వేతనాల దుస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి వెంటనే వారి న్యాయమైన డిమాండ్ అయిన రెగ్యులరైజేషన్, తక్షణం పే స్కేల్ అమలయ్యే విధంగా నిర్ణయం తీసుకొని సమగ్ర శిక్ష ఉద్యోగులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వారు అర్థాకలితో గత 27 రోజులుగా ఆవేదనతో, ఆక్రందనతో సమ్మె చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణం స్పందించి వారి డిమాండ్ల నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతును మరొకసారి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్, సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, టి సి ఆర్ పి ఏ రాష్ట్ర బాధ్యులు మొగిలిచర్ల శ్రీనివాస్, స్వాతి, జ్యోతి, పబ్బు రాజు, ఆనందం, కుమార్, సంపత్, మహేందర్, రాజకుమార్, కే శ్రీనివాస్ తదితర రెండు జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు, పలువురు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఐ





**సిపిఐ పార్టీలో లో పలువురి చేరికలు**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి**

హనుమకొండ ప్రతినిధి, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య:ప్రజా పోరాటాల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేది సిపిఐ మాత్రమే నని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో హనుమాన్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు ఎంసిపిఐ నుండి సిపిఐ లో చేరగా వారికి చాడ వెంకట్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్నాయని, ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలతో సిపిఐ పునీతమైందని, పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్. అశోక్ స్టాలిన్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, యేషబోయిన శ్రీనివాస్, కండె నర్సయ్య, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి , మాలోతు శంకర్, బత్తిని సదానందం, రమేష్ దేవా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కడియం కుటుంబానికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ





**శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, నాయకులు**

**మల్లికాంబ మనోవికాస కేంద్ర దివ్యాంగులతో కలసి**

**వేడుకలు జరుపుకున్న ఎంపీ, ఎమ్మెల్యే**

హన్మకొండ ప్రతినిధి, జనవరి 01, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ కనకదుర్గ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో 2025 నూతన సంవత్సరం సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కి, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మానసిక దివ్యాంగ చిన్నారులతో కలసి కేక్ కట్ చేశారు. చిన్నారులకు ఎంపీ ఎమ్మెల్యే స్వయంగా స్వీట్స్ తినిపించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ 2025 ఈ నూతన సంవత్సరంలో, ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలని, గ్రామాలలో ప్రశాంత వాతావరణంతో పల్లెలు పైర్లు పచ్చగా కళకళలాడాలని, విచ్చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిల్పూర్ ఆలయ వేద పండితులు నూతన సంవత్సరం పురస్కరించుకుని ఎంపీ, ఎమ్మెల్యేలకు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.